అవి రెండూ విపత్తుల్లాంటివే!

అన్ని విషయాలనూ పట్టించుకోవడం, వాటి గురించి అతిగా ఆలోచించడం ఒక విపత్తులాంటిది. దేని గురించీ పట్టించుకోకపోవడం కూడా విపత్తులాంటిదే. ఆలోచనల్లో సమతౌల్యం పాటించండి. మీ ప్రాధమ్యాలను గుర్తించి.. వాటిపైనే దృష్టిపెట్టండి. అనవసర అంశాలపై మీ విలువైన సమయం, డబ్బు, ఆలోచనలను వృథా చేసుకోకండి.

– జేమ్స్ క్లియర్, రచయిత

మచ్చల సూరీడు చిక్కాడిలా!

సూర్యోదయం..సూర్యాస్తమయం సమయాల్లో తప్ప పగలు సూర్యుడిని సాధారణ కంటితో చూడలేము. టెలిస్కోప్ ద్వారా చూడాలంటే సోలార్ ఫిల్టర్లు ఉపయోగించాలి. సూర్యుడి ఉపరితలంపై ఉండే అధిక ఉష్ణోగ్రత అకస్మాత్తుగా తగ్గడంతో ఆయా ప్రాంతాల్లో నల్లటి మచ్చలేర్పడతాయి. వీటినే సౌర మచ్చలు(బ్లాక్‌స్పాట్స్)గా పిలుస్తారు. సాధారణంగా వీటిని కంటితో చూడలేము. అయితే వాతావరణంలో పెరిగిన పొగ మంచుతో శుక్రవారం ఉదయం కాంతి తీవ్రత తగ్గి అరుదైన మచ్చల సూరీడు 'ఈనాడు' కెమెరాకు చిక్కాడు. సౌరమచ్చలు సాధారణంగా కొన్ని క్షణాలే కనిపిస్తాయి కానీ ఒక్కోసారి కొన్ని నిమిషాలు, అరుదుగా కొన్ని గంటలపాటు ఉండవచ్చు అని నగరంలోని బిర్లా ప్లానిటోరియం ఇన్‌ఛార్జ్ హరిబాబు తెలిపారు.

–ఈనాడు, హైదరాబాద్

రెండు నెలల్లో ఉపప్రణాళిక నిధులు ఖర్చు చేయాలి

- ఈ నెల 23 నాటికి కార్యాచరణ రూపొందించాలి: డిప్యూటీ సీఎం భట్టి

సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క

ఈనాడు, హైదరాబాద్: ప్రభుత్వ విభాగాల్లో ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధులు సకాలంలో ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. రెండు నెలల్లో మిగతా నిధులు ఖర్చు చేసేలా ఆయా విభాగాల అధికారులతో సమావేశమై కార్యాచరణ సిద్ధం చేయాలని ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖల ముఖ్య కార్యదర్శులకు సూచించారు. ఒకవేళ సంబంధిత విభాగాలు ఖర్చు చేయకుంటే, వాటిని ఇతర విభాగాల్లో చేపట్టే కార్యక్రమాల కోసం వెచ్చిస్తామని వెల్లడించారు. ఆయా వర్గాల్లో ఆదాయం పెరిగేలా ఈ నెల 23 నాటికి ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. శుక్రవారం సచివాలయంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టం అమలుపై ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. "ఎస్సీ, ఎస్టీలకు ఎక్కువ అవసరాలున్న ప్రాజెక్టుల్లో నిధులు ఖర్చు చేస్తే మేలు జరుగుతుంది. అంగన్‌వాడీల్లో భవనాల నిర్మాణం, పోషకాహార లోపం నివారణ, విద్య, వైద్యం కోసం వెచ్చించాలి. మూసీ పునరుజ్జీవ కార్యక్రమంలో నిర్వాసితులవుతున్న ఎస్సీ, ఎస్టీ మహిళలకు వడ్డీలేని రుణాలు అందించి వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలి. అటవీ భూముల్లో సోలార్ మోటార్ల వినియోగం, ఆయా భూముల్లో వెదురు, అవకాడో, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. వీటికి ఉపాధిహామీ పనులను అనుసంధానించాలి. తద్వారా అడవుల సంరక్షణతో పాటు ఆదివాసీ, గిరిజన రైతులకు ఆదాయాలు పెరుగుతాయి. పట్టణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీలకు స్వయం ఉపాధి పథకాలు విస్తృతంగా అందుబాటులోకి తీసుకురావాలి. మున్సిపాలిటీలు, జీహెచ్‌ఎంసీ పరిధిలో రవాణా వాహనాలు, క్లీనింగ్ యంత్రాలు అందించాలి. ఇక నుంచి ఉపప్రణాళిక ఖర్చు వివరాలు నెలకోసారి వెల్లడించాలి" అని భట్టి ఆదేశించారు. గత ఎనిమిదేళ్లలో క్షేత్రస్థాయిలో వివిధ శాఖల్లో అధ్యయనం చేసిన సెస్(సెంటర్ ఫర్ సోషియో ఎకనామిక్ స్టడీస్) నివేదికను పరిశీలించిన డిప్యూటీ సీఎం.. ఇక నుంచి నివేదికలను ఆర్థిక, ప్రణాళిక శాఖలకు అందజేసి, వారితో సమావేశం కావాలని సెస్ అధికారులకు సూచించారు. ఈ సమీక్షలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు రామకృష్ణారావు, వికాస్‌రాజ్, ఉన్నతాధికారులు దాన కిశోర్, శ్రీధర్, శరత్, సందీప్‌కుమార్ సుల్తానియా, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు పనుల్లో అవకాశాలు

నీటిపారుదల శాఖ పనుల్లో ఎస్సీ, ఎస్టీలకు అవకాశాలు కల్పించేందుకు ప్రణాళికలు రూపొందించాలని భట్టి విక్రమార్క ఆదేశించారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్ నుంచి చేపట్టే పనుల్లో ఎస్సీ, ఎస్టీలకు గుత్తేదారులుగా అవకాశం కల్పించాలని సూచించినట్లు సమాచారం. చిన్న నీటిపారుదల విభాగం కింద చెరువులు, చెక్‌డ్యాంలు, ఎత్తిపోతల మరమ్మతు పనులకు సంబంధించి ఒక కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని స్పష్టం చేసినట్లు తెలిసింది.

కేటీఆర్ సవాల్ రాజకీయ ఎత్తుగడే

- జీవన్‌రెడ్డి విమర్శ

హైదరాబాద్, న్యూస్‌టుడే: 'ఫార్ములా-ఈ' కేసులో అవినీతి ఆరోపణలపై ఈడీ, ఏసీబీ విచారణ ఎదుర్కొంటూనే తాను జడ్జి ముందు విచారణకు, లై డిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా రావాలని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సవాల్ విసరడం రాజకీయ ఎత్తుగడలో భాగమేనని కాంగ్రెస్ ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. కేసుల విచారణ పరిణామాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి ఆయన ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. శుక్రవారం అసెంబ్లీ ఆవరణలోని సీఎల్పీ మీడియా హాలులో జీవన్‌రెడ్డి మాట్లాడారు. 'ఫార్ములా-ఈ' కార్ రేసింగ్ వ్యవహారంలో అవినీతి జరగలేదని కేటీఆర్ ఎలా చెప్తారు? అవినీతి జరిగిందో, లేదో విచారణలో తేలుతుందన్నారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోపే రూ.2 లక్షల వరకు రైతు రుణమాఫీతో పాటు అనేక గ్యారంటీలు, హామీలు అమలు చేసింది. జనవరి 26 నుంచి రైతు భరోసా అమలు చేస్తామని ప్రకటించింది. అయినా భారాస రైతు దీక్ష చేయడం విడ్డూరం' అని జీవన్‌రెడ్డి పేర్కొన్నారు.

- కేటీఆర్‌కు లైడిటెక్టర్ టెస్ట్ కాదు, నార్కో అనాలిసిస్ పరీక్ష చేయాలని దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం సీఎల్పీ మీడియా హాలులో మాట్లాడుతూ.. విచారణను తప్పుదోవ పట్టించేందుకు కేటీఆర్ ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు.
- అధికారాన్ని అడ్డం పెట్టుకొని పదేళ్లలో చేసిన అవినీతి, అక్రమాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తుండటంతో కేటీఆర్‌కు మతిభ్రమించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో విమర్శించారు.

విజయవాడ-కుంభమేళా.. రైల్వే ప్యాకేజీ

విజయవాడ, న్యూస్‌టుడే: మహా కుంభమేళా భక్తుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీని తీసుకువచ్చింది. ఫిబ్రవరి 5-13 వరకు ఇది ఉంటుంది. చెన్నైలోని తిరునల్వేలిలో ఫిబ్రవరి 5న ఈ రైలు బయలుదేరుతుంది. 6న విజయవాడ చేరుకుని మహా కుంభమేళాకు వెళుతుంది. తిరిగి 10న అక్కడి నుంచి బయలుదేరుతుంది. స్లీపర్ తరగతిలో రూ.26,850, థర్డ్ ఏసీలో రూ.38,470, సెకండ్ ఏసీలో రూ.47,900 ఉంటుంది. వివరాలకు 90031 40680, 82879 31964 నంబర్లలో సంప్రదించవచ్చు.

ఆరు నెలల్లో 6,442 పాములు పట్టేశారు

- వాటి విషంతో విరుగుడు ఔషధాల తయారీ

తమిళనాడులో గత ఆరు నెలల్లో 6,442 పాములు పట్టుకుని విషాన్ని సేకరించారు. ఇక్కడి ఇర్ల తెగ ప్రజలకు పాములు పట్టడమే జీవనాధారం. వందల ఏళ్లుగా అదే పనిచేస్తున్న వారికి అక్కడి ప్రభుత్వం చేయూత నిస్తూ ఉపాధి చూపుతోంది. ఇందుకోసం అటవీశాఖ ఆధ్వర్యంలో చెంగల్పట్టు జిల్లాలో 'ఇర్ల స్నేక్ సొసైటీ'ని ఏర్పాటు చేసింది. వివిధ జిల్లాలకు చెందిన 350 మంది ఇర్ల తెగ ప్రజలు ఇందులో సభ్యులుగా ఉన్నారు. వారికి విష సర్పాలను పట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. వారు అడవుల్లోకి వెళ్లి నాగుపాము, రక్తపింజర తదితర విష సర్పాలను పట్టుకుని సొసైటీకి అప్పగిస్తారు. వాటికి సొసైటీ తరఫున తగిన పారితోషికం అందజేస్తారు. తర్వాత ఆ పాముల నుంచి విషం తీసి విరుగుడు ఔషధాలు తయారు చేస్తారు. ఈ ఏడాది 13 వేల సర్పాలను పట్టుకోవడానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

– న్యూస్‌టుడే, మహాబలిపురం

విదేశాల్లోని విలువైన ఖనిజాలపై అధ్యయనం

- లిథియం, బెరిలియం గనులపై దృష్టి
- కన్సల్టెంట్‌ని నియమించిన సింగరేణి

ఈనాడు, హైదరాబాద్: లిథియం, బెరీలియం సహా పలు విలువైన ఖనిజాల తవ్వకాలకు ఇతర దేశాలు, రాష్ట్రాల్లో ఉన్న అవకాశాలపై సింగరేణి దృష్టి సారించింది. బ్రెజిల్, చిలీ, పెరూ సహా ప్రపంచవ్యాప్తంగా ఈ ఖనిజాల నిల్వలున్న దేశాల్లో గనుల తవ్వకాలకు, వ్యాపార ఒప్పందాలకు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేయించేందుకు కన్సల్టెంట్‌ను నియమించింది. పరిశోధన, సాంకేతిక సహకారం కోసం హైదరాబాద్ ఐఐటీతో ఇటీవల 'పరస్పర అవగాహనా ఒప్పందం'(ఎంఓయూ) కుదుర్చుకుంది. దీని ప్రకారం.. సింగరేణి కోసం నూతన ఆవిష్కరణల నిమిత్తం ఐఐటీలో ప్రత్యేకంగా 'ఇంక్యుబేషన్ కేంద్రం' ఏర్పాటు చేస్తారు. గనుల తవ్వకాల్లో కొత్త పరిజ్ఞానంపై పరిశోధనలు చేసే, నూతన ఆలోచనలతో వచ్చే అంకుర సంస్థలకు ప్రోత్సాహం అందిస్తారు. కాలుష్యం వెలువరించే థర్మల్ విద్యుత్ కేంద్రాలను తగ్గించి సౌర, పవన, జల విద్యుత్ వంటి హరిత ఇంధన ఉత్పత్తి పెంచాలన్న డిమాండ్ ప్రపంచవ్యాప్తంగా పెరుగుతుండటంతో ఇతర ఖనిజాల తవ్వకాలు, హరిత ఇంధన వ్యాపారాలపై దృష్టి సారించాలని సింగరేణికి సూచించినట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ఇటీవల వెల్లడించారు. ఈ నేపథ్యంలో విదేశాలు, ఇతర రాష్ట్రాల్లో విలువైన ఖనిజాల తవ్వకాలకు ఉన్న అవకాశాలపై కన్సల్టెంట్‌తో అధ్యయనం చేయిస్తూనే ఐఐటీతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు సింగరేణి సీఎండీ బలరాం 'ఈనాడు'కు తెలిపారు.

బూడిదలోనూ ఖనిజాలు!

మంచిర్యాల జిల్లా పెగడపల్లి వద్ద ఉన్న సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో వెలువడుతున్న బూడిదలో అరుదైన ఖనిజాలున్నట్లు పరీక్షల్లో బయటపడింది. వాటిని వినియోగించుకునే అవకాశాలపై సమగ్ర అధ్యయనం చేయించాలని సంస్థ నిర్ణయించింది. విద్యుత్ వాహనాల బ్యాటరీలకు కీలకమైన లిథియం ప్రాసెసింగ్ ప్లాంటును ఐదేళ్లలోపు తెలంగాణలో స్థాపించాలనీ నిర్ణయించింది. భారత్‌లో ఈ ఖనిజం నిల్వలు ఎక్కడెక్కడున్నాయో ఆరా తీస్తోంది. మరోవైపు, బొగ్గు నుంచి అమోనియం నైట్రేట్, మిథనాల్ ఉత్పత్తికి ప్రత్యేకంగా ప్లాంట్ల ఏర్పాటుకు ప్రణాళికలను సిద్ధం చేస్తోంది.

సింగరేణిలో 105 మంది కార్మికులకు తొలగింపు లేఖలు

మణుగూరు, న్యూస్‌టుడే: విధులకు గైర్హాజరవుతున్నారన్న కారణంగా 105 మంది కార్మికులకు సింగరేణి యాజమాన్యం తొలగింపు (డిస్మిస్) లేఖలు పంపించింది. దీనికి సంబంధించి 45 రోజుల్లో డైరెక్టరుకు అర్జీ పెట్టుకోవచ్చని అందులో సూచించింది. మూడుసార్లు హెచ్చరికలు, పలుమార్లు కౌన్సెలింగ్‌లు నిర్వహించినా మార్పురాని కార్మికుల ఇళ్లకు నోటీసులు పంపింది. కొత్తగూడెం, రామగుండం, శ్రీరాంపూర్, మందమర్రి బొగ్గు గనుల్లో వీరు పనిచేస్తున్నారు. ఈ విషయంపై డైరెక్టరు వెంకటేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ..ఎవరైనా అర్జీ పెట్టుకుంటే పరిశీలిస్తామన్నారు.

సంక్రాంతి తిరుగు ప్రయాణానికి 8 ప్రత్యేక రైళ్లు

ఈనాడు, హైదరాబాద్: సంక్రాంతి పండగ తిరుగు ప్రయాణాలకు మరో ఎనిమిది ప్రత్యేక రైళ్లను నడిపించనున్నట్లు ద.మ.రైల్వే తెలిపింది. జనవరి 18, 19, 20 తేదీల్లో ఈ రైళ్లు అందుబాటులో ఉంటాయి. 18న కాకినాడ నుంచి ఒకటి, విశాఖపట్నం నుంచి రెండు రైళ్లు చర్లపల్లికి బయల్దేరుతాయి. 19న నర్సాపూర్, విశాఖపట్నం నుంచి రెండు రైళ్లు చర్లపల్లికి వస్తాయి. అదేరోజు చర్లపల్లి నుంచి విశాఖపట్నానికి ఒకటి, భువనేశ్వర్‌కు ఒక్కోటి చొప్పున రెండు ప్రత్యేక రైళ్లు ఉన్నాయి. 20న చర్లపల్లి నుంచి విశాఖపట్నానికి మరో ప్రత్యేక రైలు ఉంది. ద.మ.రైల్వే సీపీఆర్వో సీహెచ్ శ్రీధర్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు.

ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Center, Governorpet, Vijayawada – 520002
Phone: 0866-2527110, Email:recruitment@apcrda.org

Rc.No.MAU61-OPES0APPT/1/2025-OM, dt.17-01-2025
EMPLOYMENT NOTIFICATION No.01/2025
APCRDA intends to take the services of experienced **Officers/Staff working in Govt. organisations (State/Central/ PSUs) on deputation basis. Online application is available on the website https://crda.ap.gov.in and can be submitted from 18.01.2025 to 01.02.2025.**

Rc.No.MAU61-OPES0APPT/2/2025-OM, dt.17-01-2025
EMPLOYMENT NOTIFICATION No.02/2025
APCRDA intends to take the services of experienced **Officers/Staff working in Govt. organisations (State/Central/ PSUs) on deputation basis. Online application is available on the website https://crda.ap.gov.in and can be submitted from 18.01.2025 to 01.02.2025.**

Rc.No. MAU61-OPCS0CNTE(APPT)/1/2025-HR, dt.17-01-2025
EMPLOYMENT NOTIFICATION No.03/2025
Notification is hereby issued for filling up the post of **Director Environment in the Environment and Social Management Unit in APCRDA, Vijayawada on contract basis.** Online application is available on the **website https://crda.ap.gov.in** in careers tab and can be submitted from **18.01.2025 to 01.02.2025.**
For further details please visit https://crda.ap.gov.in Sd/- Commissioner, APCRDA,Vijayawada.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్
(స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII/1951 క్రింద ఏర్పాటు చేయబడినది)
తెలంగాణ డివిజన్, రంగారెడ్డి(వెస్ట్) బ్రాంచ్

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(6) మరియు 9(1)తో చదువుకోబడే SARFAESI చట్టం, 2002 క్రింద చర/స్థిరాస్తుల అమ్మకం

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టబడిన/ చార్జిచేయబడిన, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనపర్చుకోబడిన దిగువ తెలిపిన చర/స్థిరాస్తులు దిగువ తెలిపిన రుణగ్రహీతలు మరియు హామీదారుల నుండి రావల్సిన ఈ క్రింది మొత్తాన్ని రాబట్టుకొనుటకు 21-2-2025న "ఎక్కడ ఏది ఎలా ఉన్నది అక్కడ అది అలానే మరియు తిరిగి ఆశ్రయించ వీలులేని ప్రాతిపదికన" విక్రయించబడునని సాధారణ ప్రజానీకానికి, ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర, ధరావతు మరియు తెలిసిన రుణభారాల వివరాలు దిగువ నీయబడినవి.

క్రమ సంఖ్య	పారిశ్రామిక సంస్థ పేరు మరియు దాని ప్రదేశం	31.12.2018 నాటికి బకాయి మొత్తము (లక్షల్లో)	ఆస్తి వివరము	డిమాండు నోటీసు తేది	స్వాధీనతా ప్రకటన తేది	రిజర్వు ధర (రూ.లక్షల్లో)	ధరావతు (రూ. లక్షల్లో)	బిడ్ గుణిజాల మొత్తము (రూ.లక్షల్లో)
01	**రుణగ్రహీత: మెసర్స్ రెడ్డీస్ పాలిమర్స్ ప్రాసెసింగ్ లిమిటెడ్, మేనేజింగ్ డైరెక్టర్:** శ్రీ జొన్నల శివరామకృష్ణా రెడ్డి, సర్వే నెం.15, సూరారం (గ్రా), కుత్బుల్లాపూర్(మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా-500047 **హామీదారు:** శ్రీ వరాల రాజేశ్వర రావు తండ్రి శ్రీ వరాల వెంకటనారాయణ, నివాస ఇంటి నెం.1-79, సూరారం (గ్రా), కుత్బుల్లాపూర్(మం), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా - 500047.	2049.94	మేడ్చల్ - మల్కాజ్‌గిరి జిల్లా, కుత్బుల్లాపూర్(మం), సూరారం (గ్రా) వద్ద సర్వే నం.29 పరిధిలో డి.నెం. 2-158గల షెడ్‌తో ఎక.1-26 గుంటలు లేదా 7986 చ.గ. విస్తీర్ణంగల భూమితోపాటు అందులో నిర్మించిన/ నిర్మించబడే భవనాలలో స్వేచ్ఛాయుత ప్రయోజనం. సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు, దక్షిణం: సర్వే నెం.27, తూర్పు: రోడ్డు, పడమర: సర్వే నెం.28.	31-12-2018	9-8-2019	**782.60**	**111.80**	**5.00**

ఇ-వేలం తేది మరియు సమయం: పోర్టల్ https://www.bankauctions.in ద్వారా 21-2-2025న ఉ.11.00 గం. నుండి మ.12.45 గం.మధ్య 5 నిమిషాల అపరిమిత ఆటో ఎక్స్‌టెన్షన్‌తో ఇ-వేలం జరుగును.
తమ బిడ్‌ను దాఖలు చేయడం మరియు ఇ-వేలంలో పాల్గొనే ముందు వెబ్‌పోర్టల్స్ https://esfc.telangana.gov.in మరియు https://www.bankauctions.in నందు లభించే ఇ-వేలం వివరమైన నియమనిబంధనలను చూడవల్సిందిగా ఆసక్తిగల బిడ్డర్లకు విజ్ఞప్తి. ప్రతి టెండరుదారు అమ్మకపు నియమనిబంధనలను గమనించారని మరియు అంగీకరించారని భావించడమైనది. ధరావతును ఎన్ఇఎఫ్‌టి/ఆర్‌టిజిఎస్ ద్వారా దిగువ తెలిపిన భాతా : కెనరా బ్యాంక్, అబిడ్స్ రోడ్ బ్రాంచి, భాతా నెం.30291010002190 (ఐఎఫ్‌ఎస్‌సి కోడ్: సిఎన్‌ఆర్‌బి0013029) కు చెల్లించవలెను.
ధరావతుతో పాటు టెండరు ఫారం స్వీకరణకు చివరి తేది: 18-02-2025 సా.5.00 గం.లు.
ఇ-వేలం టెండరు ఫారం, డిక్లరేషన్, ఆన్‌లైన్ వేలం అమ్మకం సాధారణ నియమ నిబంధనలు గల ఇ-వేలం బిడ్ డాక్యుమెంట్ https://esfc.telangana.gov.in మరియు https://www.bankauctions.in నందు లభిస్తాయి. ఏవేని తదుపరి వివరాలు/స్పష్టీకరణల కొరకు టెక్నికల్ బిడ్డర్లు అధీకృత అధికారిని మొబైల్ నెం.9959100428పై సంప్రదించవచ్చును.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-1-2025

అధీకృత అధికారి,
ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్, రంగారెడ్డి(వెస్ట్) బ్రాంచ్,
5-9-194, చిరాగ్ అలీ లేన్, పి.బి.నెం.165, హైదరాబాద్-500001,
9866512501, 040-23201646, 23202550, 23202551, ఫ్యాక్స్: (040)-23202972,
ఇమెయిల్: rrw-general@tgsfc.in

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ (స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ యాక్ట్ LXIII/1951 ద్వారా ఏర్పాటు చేయబడినది)
ఇ-వేలం అమ్మకం ప్రకటన **హైదరాబాద్ శాఖ**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (6) మరియు 9(1)తో చదువబడు SARFAESI చట్టం, 2002 క్రింద చర/స్థిర ఆస్తుల అమ్మకం

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా రుణగ్రహీతలు మరియు హామీదారులకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన/ఛార్జిచేయబడిన మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారిచే స్వాధీనత చేపట్టబడిన దిగువతెలిపిన చర/స్థిర ఆస్తులు, దిగువతెలిపిన రుణగ్రహీత/లు మరియు హామీదారు/ల నుండి తమకు రావాల్సిన దిగువతెలిపిన బకాయిలను రాబట్టుకొనుటకు 21-02-2025 తేదీన "ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే మరియు ఎట్టి పునర్విమర్శనకు తావులేని రీతిలో" ప్రాతిపదికన విక్రయించబడును. సెక్యూర్డ్ ఆస్తుల రిజర్వు ధర, ధరావతు మరియు తెలిసిన ఎన్‌కంబ్రెన్స్‌ల వివరాలు దిగువనివ్వబడినవి:

రుణగ్రహీత/గ్యారంటరు	31-12-2024 నాటికి బకాయి మొత్తం (లక్షలలో)	ఆస్తి వివరము	డిమాండ్ నోటీసు తేది	స్వాధీనత (రూ.లక్షలలో)	రిజర్వు ధర (రూ.లక్షలలో)	ధరావతు (రూ.లక్షలలో)	బిడ్ పెంపుదల మొత్తము (రూ.)
రుణగ్రహీత: మెసర్స్ పారిజాత హోమ్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణ ఖాతా నెం. HY00416101/02) సర్వే నెం.1076, 1076/ఇ, 1077/ఇ, శామీర్‌పేట (గ్రా & మం), మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా - 500078. **హామీదారులు/ గ్యారంటరు:** మెసర్స్ పారిజాత హోమ్స్ & డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్	1,811.95	మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, శామీర్‌పేట (గ్రామం) వద్ద గల సర్వే నెం.లు 711/ఎ, 712/ఎఫ్, 707/ఎఫ్/అ/అ, 710/జి/2, 708/ఇ లోని ఎక.3.07 గుంటల విస్తీర్ణపు ఖాళీ భూమి. **సరిహద్దులు:** ఉత్తరం: సర్వే నెం.లు 712, 708, 707 భాగంలో భూమి, దక్షిణం: సర్వే నెం.లు 707, 708, 710, 711 భాగంలో భూమి, తూర్పు: సర్వే నెం.లు 710, 707, 709 భాగంలో భూమి, పడమర: రోడ్డు మరియు సర్వే నెం.లు 708, 711, 709 భాగంలో భూమి,	15-05-2024	18-07-2024	2006.60	250.82	25,000/-
రుణగ్రహీత: M/s మక్దూమ్ మోహ్మి ఎంటర్ ప్రైజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణ ఖాతా నెం. 57-4562-01) 22-7-176 & 177, మక్దూమ్ బిల్డింగ్, పథర్‌గట్టి, చార్మినార్ రోడ్డు, హైదరాబాద్-500002 **హామీదారులు/ గ్యారంటరు:** శ్రీమతి షఫియా అహ్మద్ W/o శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్	344.19	హైదరాబాద్, దివాన్‌దెవ్డి, పథర్‌గట్టి వద్ద నెం. 22-7-267/A/1 కలిగిన మినార్ కాంప్లెక్స్ భవనంలోని 1004 చ॥ గజాలలో నుండి 80.58 చ.గజాల విస్తీర్ణం గల అవిభాజ్య భూమి భాగంతో పాటు 2931 చ.అడుగుల విస్తీర్ణం గల మొదటి అంతస్తులో సర్వ హక్కుల ప్రయోజనంతో ఈ ఆస్తి **సరిహద్దులు:** ఉత్తరం: మక్దూమ్ మోహియుద్దీన్, షఫియా మక్దూమ్‌కు చెందిన ఆస్తి మదీన టవర్ కాంప్లెక్స్ GHMC నెం.22-7-268, దివాన్ దెవ్డి రోడ్డు వైపు ఓపెన్ టు స్కై దక్షిణం: అబిడ్ మొహియుద్దీన్, ఫాయిజ్ మొహియుద్దీన్, హామిద్ మొహియుద్దీన్, మరియు స్వర్గీయ M.A వాహిద్‌కు చెందిన ఆస్తి తూర్పు: మదీనా టవర్ కాంప్లెక్స్, GHMC నెం.22-7-268, ఆసూర్ ఖానా నాలా ముబారక్ మరియు పడమర: మినార్ కాంప్లెక్స్ యొక్క పార్కింగ్ ఏరియాతో పాటు దానిపై నిర్మించిన /నిర్మించనున్న భవనములు	27.07.21	26.10.21	386.47	48.30	25,000
రుణగ్రహీత: M/s బసాయి స్టీల్ ట్రేడర్స్, ప్లాట్ నెం.41/4(i), APIE, బాలానగర్, హైదరాబాద్- 500037 (రుణ ఖాతా HY00416401) శ్రీమతి పుష్ప అగర్వాల్ శ్రీ మయూర్ అగర్వాల్ M/s బసాయి స్టీల్ ట్రేడర్స్ కొరకు, ఐటమ్ నెం. I నుండి VI CS	862.98	ఐటమ్ నెం.I మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట మం॥, తూమ్‌కుంట గ్రామం మరియు గ్రామ పంచాయతి వద్ద గల సర్వేనెం.లు 366 మరియు 373/B లో ACE అలివ్ గార్డెన్‌లో 400 చ॥ గజాల విస్తీర్ణం ప్లాటు నెం.15లో నిర్మించబడిన స్టిల్ట్ +5పై అంతస్తులలో గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, ఈ ఆస్తి **సరిహద్దులు:** ఉత్తరం: 30' విస్తీర్ణం గల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.16 తూర్పు: 30' విస్తీర్ణం గల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.22	19.06.2024	22.08.2024	405.18	45.02	25,000
M/s RN మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్, A23/5 & 6, APIE, బాలానగర్, హైదరాబాద్-500037, (రుణఖాతా నెం. 57453402) శ్రీమతి పుష్ప అగర్వాల్, M/s RN మెటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ కొరకు ఐటమ్ నెం. I నుండి IV CS	554.77	ఐటమ్ నెం.II మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, తూమ్‌కుంట గ్రామం మరియు గ్రామ పంచాయతి వద్ద గల సర్వేనెం.లు 366 మరియు 373/B లో 'ACE అలివ్ గార్డెన్‌లో 421 చ॥ గజాల విస్తీర్ణం, నెం.23 కలిగిన ప్లాటులో నిర్మించబడిన స్టిల్ట్+5 పై అంతస్తులలో గల రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్, ఈ ఆస్తి **సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ స్థలం, దక్షిణం: 30' విస్తీర్ణం గల రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.14, పడమర: 40' విస్తీర్ణం గల రోడ్డు	418.59	46.51	25,000
		ఐటమ్ నెం.III మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, తూమ్‌కుంట గ్రామం మరియు గ్రామ పంచాయతి వద్ద గల సర్వేనెం.లు 366 మరియు 373/B లో 'ACE అలివ్ గార్డెన్‌లో 381.57 చ॥ గజాల విస్తీర్ణం నెం.60 కలిగిన ఖాళీ ప్లాటు. ఈ ఆస్తి **సరిహద్దులు:** ఉత్తరం: ప్లాట్ నెం.59, దక్షిణం: ప్లాట్ నెం.61 తూర్పు:30' విస్తీర్ణం గల రోడ్డు, పడమర: 30' విస్తీర్ణం గల రోడ్డు	212.91	23.66	25,000
		ఐటమ్ నెం.IV మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, శామీర్‌పేట్ మండలం, తూమ్‌కుంట గ్రామం మరియు గ్రామ పంచా